క్లుప్తంగా

వ్యవసాయ సలహా మండలి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాంబాబు

పోలవరం రూరల్: పోలవరం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం సలహా మండలి చైర్మన్ దత్తి రాంబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి గోనె సంచులు త్వరితగతిన ఏర్పాటు చేయాలని, తాళ్లపూడి మండలంలోని రైస్‌మిల్లులు పోలవరానికి ట్యాగ్ అయ్యేలా చూడాలని, మొక్కజొన్న విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాలని కోరారు. వ్యక్తిగతంగా రైతులకు వ్యవసాయానికి ఉపయోగించే పనిముట్లు సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. సమవేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రాంబాబు, ఆర్‌బీకే చైర్మన్ పొన్నూరి నరసింహారావు, సిద్ధన వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన జెడ్పీటీసీ సూర్యనారాయణరాజు

టి.నరసాపురం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారంలో భాగంగా ఎమ్మెల్యే తెల్లం బాలరాజు రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడంతో రహదారి నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వల్ల అనేక సమస్యలు పరిష్కారమతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లా మూర్తి, ఎంపీటీసీ కర్రి రామభాస్కర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ తొమ్మిదేళ్ల వెంకన్న, నాయకులు విజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో పల్లెకు పోదాం



పథకాలను వివరిస్తున్న నాయకులు

టి.నరసాపురం: స్థానిక సచివాలయం-1లోని ఎర్రచెరువు నివాసిత ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, వాసిరెడ్డి మధు, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సీతారామ్ ప్రసాద్, సర్పంచ్ సునంద, కన్నం సర్వేశ్వరరావు, అర్జా బాలయ్య, తదితరులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరమో వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయా కుటుంబాలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నూకాలమ్మవారికి వెండి సమర్పణ



వెండి సమర్పిస్తున్న దాతలు

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి రజత వస్త్రం తయారీ నిమిత్తం జోడెం మోషే రాజు వెంకట లక్ష్మీ దంపతులు ఆరు తులాలు, కలుం సింగరాజు, ప్రమీల దంపతులు నాలుగు తులలు, లంకె దుర్గారావు (విజయవాడ) వెండి గొలుసు, పింద్రా రామకృష్ణ (ఆలపాడు) వెండి గిన్నె సమర్పించినట్టు ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనూకాంబిక సేవ బృందం సభ్యులు, ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

నేడు క్రైస్తవ సాహిత్య అకాడమీ సమావేశం

కొయ్యలగూడెం: క్రైస్తవ సాహిత్య అకాడమీ రాష్ట్ర సదస్సు శనివారం విజయవాడలోని బందరు రోడ్డులో నిర్వహించనున్నట్టు డాక్టర్ ఊటుకూరి వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన వారికి పురస్కారాలను ప్రదానం చేస్తారని తెలిపారు. క్రైస్తవ సాహిత్య అకాడమీ 17వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి పలువురు మంత్రులు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు

- ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- జైనవారిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్



బుట్టాయగూడెం : జైనవారిగూడెంలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే



కొయ్యలగూడెం : కన్నాపురంలో పార్టీ పతాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం: రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని జైనవారిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఆర్థికాభివృద్ధికి జగనన్న అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువచేశారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లీనిక్‌లు, సచివాలయ వ్యవస్థ అనేక కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రజలకు గ్రామ స్థాయిలో సేవలు అందేలా కృషిచేశారన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, సర్పంచ్ తాతి సీత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అల్లు రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు ఆరేటి సత్యనారాయణ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కన్నాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్

కొయ్యలగూడెం: కన్నాపురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ ఎండీ ముంతాజ్ బేగం, గ్రామ కన్వీనర్ కాటుబోయిన సురేష్‌ల ఆధ్వర్యంలో జగనన్న ఎందుకు ఆంధ్రకు అవసరమో వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు తాడిగడప రామకృష్ణ, జగనన్న సచివాలయాల మండల కన్వీనర్ నూకల రాము, మండల యూత్ ప్రెసిడెంట్ సురేష్, డాక్టర్ శ్రీను, సొంగ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై ప్రచారం

పోలవరం రూరల్: పోలవరం మండలం పాతపట్టిసీం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తోన్న పథకాలపై ప్రచారం చేశారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, ఎంపీటీసీ ఆకుల వరలక్ష్మి, పట్టిసం సర్పంచ్ సబ్బారపు శ్రీరామమూర్తి, మండల సచివాలయాల కన్వీనర్ పాదం సాయిబాబు, పట్టిసీమ, గూటాల సొసైటీ అధ్యక్షుడు పాదం రాజబాబు, సుంకర అంజిబాబు, ఏఎంసీ డైరెక్టర్ దాకే మంగాయమ్మ ఎంపీడీఓ జి.శ్రీను, తెలగంశెట్టి సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి జగన్ కావాలి



పోలవరం రూరల్ : పట్టిసంలో పథకాలపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



టి.నరసాపురం : సచివాలయం-1లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సూర్యనారాయణరాజు



జంగారెడ్డిగూడెం : సచివాలయం-9లో పథకాల బోర్డును ఆవిష్కరించిన చైర్‌పర్సన్ లక్ష్మి

టి.నరసాపురం: రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమం పూర్తి స్థాయిలో జరగాలంటే రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ సామంతపూడి సూర్యనారాయణరాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధులు ఉద్ఘాటించారు. టి.నరసాపురం-1వ సచివాలయం పరిధిలో శుక్రవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యనారాయణరాజు, శ్రీనురాజు, వాసిరెడ్డి మధు, దేవరపల్లి ముత్తయ్య, సర్పంచ్ సునంద, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య, పామాయిల్ ఓఈఆర్ కమిటీ సభ్యులు తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సీతారామ్ ప్రసాద్, మండల యూత్ అధ్యక్షుడు కన్నం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా సీఎం జగన్

జంగారెడ్డిగూడెం: అభివృద్ధికి అసలైన చిరునామాగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. స్థానిక సచివాలయం-9 పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద పార్టీ జెండాను వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బత్తిన లక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రాబోయే రోజుల్లో కూడా సీఎంగా జగన్ మాత్రమే ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచర్ల గీతాకుమారి, దొంతు మాధవ, ఎల్.వెంకటేశ్వరరావు, వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, బత్తిన చిన్న, మేడవరపు విద్యాసాగర్, వందనపు వెంకటేశ్వరరావు, గెద్దాడ శ్రీనివాస్, కంచర్ల విష్ణు, షేక్ అమీర్, పెసరగంటి త్రిమూర్తులు, గూడపాటి రాధాకృష్ణ, చిప్పాడ వెంకన్న తల్లాడ శ్రీనివాస్, పాములపర్తి శ్రీనివాస్, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, మేనేజర్ కేవీ రమణ, ఆర్ఐ సుబ్బారావు, ఏఈ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెనిద్ర

సచివాలయం-9 పరిధిలో గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పార్టీ నాయకులు ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. శుక్రవారం ఉదయం చైర్‌పర్సన్, పార్టీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలను వివరించారు. కౌన్సిలర్‌లు ఏవీ రమణ మూర్తి, నేత్రు సుబ్బలక్ష్మి, కనుమూరి లావణ్య, జిల్లా యూత్ అధ్యక్షులు గిరిబాబు గౌడ్, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

'పథకాలు పొందని ఇల్లు ఒక్కటీ లేదు'

చింతలపూడి : సంక్షేమ పథకాలు పొందని ఇల్లు ఒక్కటీ లేదని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని స్థానిక సచివాలయం-1లో శుక్రవారం నిర్వహించారు. టీడీపీ పాలనతో పోల్చుకుంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు కనీవినీ ఎరుగని రీతిలో మేలు జరిగిందని నాగేశ్వరరావు చెప్పారు. సచివాలయం-1 పరిధిలో 15,049 మందికి పథకాల ద్వారా రూ.46,40,78,549 లబ్ధి చేకూరిందని నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబు అన్నారు. సభలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ ఎస్ దుర్గారావు, పార్టీ జిల్లా సభ్యుడు గంధం చంటి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎస్‌కాంతారావు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మిరియాల దిలీప్, వెంపా కృష్ణ, సొంఠి ఖన్నా, ప్రసాదరాజు, గోపి, రహ్మన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగేందుకు జగన్ కావాలి

చింతలపూడి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని యర్రగుంటపల్లి-2 గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు రూ. 13,07,23,084 వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుల్లిమిల్లి రాణి, వైస్ ఎంపీపీ ఎస్ వరలక్ష్మి, ఈట పీఆర్డీ విక్టర్ బాబు, యండపల్లి సర్పంచ్ యడ్ల మోహన్‌రావు, సచివాలయ కన్వీనర్, సిబ్బంది పాల్గొన్నారు.

పంగిడిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోల్నాటి బాబి, ఎంపీపీ కొదమ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు సాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థశారధి, వైఎస్సార్‌సీపీ నాయకులు గంజి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పథకాల అమలు

లింగపాలెం : సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకు చేరాలంటే జగన్‌మోహనరెడ్డి మళ్లీ సీఎం కావాలని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అన్నారు. నరసన్నపాలెం గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భావితరాల భవిష్యత్ కోసం జగనన్ననే ఎన్నుకోవాలని కోరారు. ప్రజలు పొందిన లబ్ధికి సంబంధించిన బ్రోచర్‌లను ప్రదర్శించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మందలపు సాయిబాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, నాయకులు యలమంచి సత్తిబాబు, చీదరాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నను సీఎం చేసుకుందాం

ద్వారకాతిరుమల: ప్రజాసంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు అన్నారు. ద్వారకాతిరుమల మండలం నారాయణపురంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను వాసు ఎగురవేశారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధి, వాటికి వెచ్చించిన నిధుల వివరాల పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ పెద్దిన దిలీప్, ఎంపీటీసీ కొప్పిశెట్టి గంగ, గొన్నూరి వెంకటేశ్వరరావు, బుట్టాయిగూడెం సర్పంచ్ కేతా సుబ్రహ్మణ్యం, మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, పెండ్యాల విజయ్, జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, నల్లూరి బాపనయ్య, నల్లూరి వెంకన్నబాబు, దాసరి రాంబాబు, చిలకా శేషమ్మ తదితరులున్నారు.



చింతలపూడి : సచివాలయం-1లో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



చింతలపూడి : యర్రగుంటపల్లి సచివాలయం-2 వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



జంగారెడ్డిగూడెం రూరల్ : ప్రజలకు పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



లింగపాలెం : నరసన్నపాలెంలో పథకాల బ్రోచర్, జెండాను అందజేస్తున్న ఎంపీపీ, నాయకులు



ద్వారకాతిరుమల : నారాయణపురం సచివాలయం వద్ద బోర్డును ఆవిష్కరిస్తున్న వాసు

సీహెచ్‌సీలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం



పోలవరం వైద్యశాలలో ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

పోలవరం రూరల్: పోలరవం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నవభారత్ మిషన్ నిధులు రూ.16 లక్షలతో ఆధునీకరించారు. ఈ సీహెచ్‌సీలో ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్‌ను ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రేణుక మాట్లాడుతూ ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో పేషెంట్లు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ల దృష్టికి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి తీసుకెళ్లినట్టు చెప్పారు. కలెక్టర్ చొరవతో వైద్యశాలలో ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన పూర్తి పరికరాలు సమకూర్చామన్నారు. త్వరలో ఇక్కడ ఆపరేషన్లు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పాడుం పుష్ప, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ, తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీఓ జి.శ్రీను, వైద్యాధికారులు పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నేత్ర వైద్య సహాయకుడు ఎస్‌జీఎస్ శ్రీనివాస్ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు.

మాదిగ యుద్ధభేరి పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేసిన ఎంఆర్‌పీఎస్ శ్రేణులు

కొయ్యలగూడెం: విజయవాడలో ఈనెల 30వ తేదీ నిర్వహించే మాదిగ యుద్ధభేరి సదస్సుకు మాదిగలు భారీగా తరలిరావాలి ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటరావు పిలుపునిచ్చారు. చొప్పరామన్నగూడెం గ్రామంలో శుక్రవారం మాదిగ శ్రేణులతో కలిసి యుద్ధభేరి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వర నాయకత్వంలో నిర్వహించే యుద్ధభేరికి జాతీయ స్థాయి నాయకులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల ఇన్‌చార్జి గల్లా వెంకట శ్రీను మాదిగ మాట్లాడుతూ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తగరం బాపిరాజు, కూనపు మూసే, ఎడ్లపల్లి మోషే, కాకరపర్తి ఏసు, కొర్రా గంగరాజు, ఎడ్లపల్లి సిద్దయ్య, బొబ్బిలి నాగరాజు, బొబ్బిలి కాంతారావు, బొబ్బిలి యశయ్య, తగరం ప్రతిపు, సిరి సుందర్రావు, కొడమంచిలి చిన్న గంగరాజు, మద్దిపాటి శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి ముంపు మండలాల సమస్య



కలెక్టర్‌కు ముంపు మండలాల్లో సమస్యపై వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

కుక్కునూరు: పోలవరం నియోజకవర్గంలోని ముంపు మండలాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కుక్కునూరు నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రహదారులు అధ్వానంగా ఉన్నాయని, మరమ్మతులు చేయించాలని కోరారు. ఆర్‌ఆర్ నిర్వాసితుల స్ట్రక్చర్ వాల్యూ సమస్యలను పరిష్కరించాలని, ఎమ్మెల్యే బాలరాజు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ని కోరారు. సమస్యలను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని నాయకులు చెప్పారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో నాయకులు రావు వినోద్, మాధిరాజు వెంకన్నబాబు, జక్కం నాగేశ్వరరావు పలువురు ఉన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

చింతలపూడి : జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్‌లను వినియోగించుకోవాలని సూచించారు. డిసెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై ప్రజలకు పోలీసులు, న్యాయవాదులు అవగాహన కల్పించాలన్నారు. కేసులు రాజీ చేసుకునే వారి కోసం నిత్యం కోర్టులో ప్రీలోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పూర్తి వివరాలకు పోలీస్ స్టేషన్‌లు, కోర్టు సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ కళాశాలలో అకౌంటింగ్ డే

జంగారెడ్డిగూడెం: స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం అకౌంటింగ్ డే ప్రిన్సిపాల్ ఎస్.ప్రసాదబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చార్టెడ్ అకౌంటెంట్ వి.రవికిరణ్ కామర్స్ కున్న గుర్తింపు, రాబోయే రోజుల్లో అకౌంటింగ్‌కి వచ్చే డిమాండ్‌ను వివరించారు. కామర్స్ విద్యార్థులందరికి ఉపయోగ పడాలనే ఉద్దేశంతో టాలీ విత్ జీఎస్‌టి మల్టీ యూజర్ సాఫ్ట్ వేర్‌ను ఆయన కళాశాలకు అందించారు. చార్టెడ్ అకౌంటెట్ దాకారపు కృష్ణ అకౌంటింగ్‌కు, కామర్స్‌కు ఉన్న వ్యత్యాసాన్ని, మార్కెటింగ్ వివరించారు. కార్యక్రమంలో బాలురకు రెస్ట్ రూమ్స్ తయారు చేయిస్తానని హామీ ఇచ్చారు. మరో చార్టెడ్ అకౌంటెంట్ జి.వీరేంద్రకుమార్ మాట్లాడుతూ టాలీ, టెక్నాలజీ గొప్పతన్నాన్ని, ఇటీవల కాలంలో వాడుతున్న చాట్ జీపీటీ, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ బ్లాక్ చైన్ టెక్నాలజీ గురించి వివరించారు. ఈ సందర్భంగా బీకామ్ కంప్యూటర్ ల్యాబ్‌కి నాలుగు ఫ్యాన్‌లను అందజేశారు. సీఏ కోటేశ్వరరావు, అధ్యాపకులు కె.ఉత్తమ్ సాగర్ మాట్లాడుతూ భవిష్యత్తులో కామర్స్‌కు ఉండే అవకాశాలను వివరించారు. సీహెచ్ రమాదేవి, కెవీవీ శిరీష, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, పీఎస్ రావు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది బీకాం విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు సత్కారం

జంగారెడ్డిగూడెం: నూకాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణను శుక్రవారం ఆలయంలో ఘనంగా సత్కరించారు. ఇటీవల తాడేపల్లిగూడెంలో సిరిమువ్వ సోషల్ సర్వీస్ మరియు ఆర్ట్స్ అసోసియేషన్, పొట్టి శ్రీరాములు అభ్యుదయ వేదిక ఆధ్వర్యంలో రాజాన ఆధ్యాత్మిక సేవారత్న 2023 పురస్కారం అందుకున్నారు. వీరంపాలెం శ్రీబాలా త్రిపురసుందరీ పీఠం ఆశీపూర్వక అభినందన సత్కారం నిర్వహించారు. పీఠం ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి ఈమని శశికుమార్ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో వీరంపాలెం పీఠం గరిమెళ్ల కృష్ణ సందీప్ శర్మ శ్రీబాలా త్రిపురసుందరి జ్ఞాపిక, ప్రసాదం, దుశ్శాలువాతో పాటు పీఠం నుంచి మంత్రాక్షతలు, అమ్మవారి కుంకుమ ప్రసాదంగా ఇస్తూ ఆశీస్సులతో కూడిన అభినందన అందజేశారు. కేఎల్‌ఎన్ ధనకుమార్, తిప్పాభట్ల రామకృష్ణ మాస్టర్, రొంగల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మారణకాండను నిలిపివేయాలి

జంగారెడ్డిగూడెం: గాజా ప్రజలపై ఇజ్రాయిల్ మారణకాండను నిలిపివేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ధర్మల సురేష్ డిమాండ్ చేశారు. గాజాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయాలని 10 వామపక్ష పార్టీల పిలుపుమేరకు జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనంలో సభ నిర్వహించారు. పోరండ్ల శ్రీనివాస్, నంబూరి శ్రీమన్నారాయణ,కేవీ రమణ, కుంచె వసంతరావు తదితరులు మాట్లాడారు.

పాలస్తీనాకు మద్దతుగా ర్యాలీ

కొయ్యలగూడెం: పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే నిలిపివేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. పాలస్తీనాకు మద్దతుగా శుక్రవారం కొయ్యలగూడెంలో గణేష్ సెంటర్ నుంచి జాతీయ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు.

నగర పంచాయతీ కార్మికుల వినతి

చింతలపూడి : నగర పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు నత్తా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబును కలిసి వినతి పత్రం అందించారు. పెరిగిన జీతాలు, ఎరియర్స్, స్వీపర్లకు హెల్త్ అలవెన్సు బకాయిలు చెల్లించాలని కోరారు.